గ్రామీణులకు ఇచ్చే నియత రుణాలను పర్యవేక్షించేది?	బ్యాంకింగ్ వ్యవస్థను పర్యవేక్షించేది?	కనీస బ్యాలెన్స్ అవసరం లేకుండా నిర్వహించుకునే ఖాతాలకు గల పేరు?	2003లో గ్రామీణ కుటుంబాలకు, వాణిజ్య బ్యాంకులు, సహకార సంస్థలు ఇచ్చిన రుణాల శాతం?
నాబార్డ్	రిజర్వ్ బ్యాంక్	నో ఫ్రిల్స్ అకౌంట్	52 శాతం

ఇంటర్మీడియట్ అర్థశాస్త్రం మోడల్ పేపర్స్

మొదటి సంవత్సరం

SECTION-A

Time : 3 hours Max Marks: 100

1) Answers Any THREE of The Following Questions is not exceeding 40 lines each.

కింది ప్రశ్నల్లో ఏ మూడింటికైనా 40 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (3X10=30)

1. Describe the Law of diminishing Marginal Utility, its limitations and Importance.
క్రమక్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని వివరించి దాని పరిమితులను ప్రాధాన్యతను వివరించండి?
2) Critically examine the law of variable Proportions.
చరానుపాత సూత్రాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి?
3) Explain the meaning of perfect competition. Illustrate the mechanisam of price determination under perfect Competition.
సంపూర్ణ పోటీ అర్థాన్ని వివరించి, సంపూర్ణ పోటీలో ధర నిర్ణయ విధానాన్ని చిత్రీకరించండి?
4) What are the various methods of calculating national income. Explain them ?
జాతీయాదాయాన్ని లెక్కించడానికి గల వివిధ పద్ధతులు ఏమిటి? వాటిని వివరించండి?

5) Explain the Keynesion Theory of employment.
కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతాన్ని వివరించండి?

SECTION-B

Answer ANY EIGHT of the following questions in not exceeding 20 lines each. (8x5=40)

కింది ప్రశ్నల్లో ఏ ఎనిమిదింటికైనా 20 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి.

6. What is utility? what are its types?
ప్రయోజనం అంటే ఏమిటి? అవి ఎన్ని రకాలు?
7. Analyse the characteristics of wants ?
కోరికల లక్షణాలను విశ్లేషించండి?
8. What are the factors that determine the demond ?
డిమాండ్‌ను నిర్ణయించే కారకాలు ఏమిటి?
9. Illustrate the reasons for negative sloping demand curve?
డిమాండ్ రేఖ రుణాత్మక వాలుకు గల కారణాలను విపులీకరించండి.
10. Explain the Relation ship between Aeverage and marginal cost ?
సగటు వ్యయ, ఉపాంత వ్యయం మధ్యగల సంబంధాన్ని తెలపండి?
11. Write a note on the classification of Markets based on area and time?
కాలాన్ని బట్టి ప్రదేశాన్ని బట్టి మార్కెట్ల వర్గీకరణపై ఒక వ్యాఖ్యను రాయండి?
12. What are the determining factors of realwages?
వాస్తవిక వేతనాన్ని నిర్ణయించే కారకాలు ఏమిటి?
13. What are the factors that determine National Income?
జాతీయాదాయాన్ని నిర్ణయించే కారకాలు ఏవి?
14. What are the Sources of Public Revenue?
ప్రభుత్వ రాబడి మార్గాలు/ మూలాలు ఏవి?
15. Explain The types of Inflation?
ద్రవ్యోల్బణ రకాలను వివరించండి?
16. What is the relationship between economic and statistics?
అర్థ శాస్త్రానికి, గణాంక శాస్త్రానికి గల సంబంధం ఏమిటి?
17. What is medion? what are it's merits and drawbacks?
మధ్యగతం అంటే ఏమిటి? దాని ప్రయోజనాలు పరిమితులు తెలపండి?

SECTION-C

Answer ANY FIFTEEN of the questions in not exceeding 5 lines each.

కింది ప్రశ్నల్లో ఏవైనా పదిహేనింటికి 5 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి 15x2=30

18. Micro Economics- సూక్ష్మ అర్థశాస్త్రం
19. Price- ధర
20. Cardinal Utility-కార్డినల్ ప్రయోజనం
21. Price Line/ Budjet Line- ధర రేఖ/ బడ్జెట్ రేఖ
22. Giffens Paradox-గిఫెన్ వైపరీత్యం
23. Demond Function-డిమాండ్ ఫలం
24. Cross Demand-జాత్యంతర డిమాండ్
25. Opportunity Cost-అవకాశ వ్యయం
26. Monopoly- ఏకస్వామ్యం
27. Contract Rent - ఒప్పంద భాటకం
28. Net Intrest - నికర వడ్డీ
29. Expand C.S.O. What is its responsibility
C.S.O.ను విస్తరించండి. దాని బాధ్యత ఏమిటి?
30. Budjet - బడ్జెట్
31. G.S.T- జీఎస్టీ
32. Merits of net banking- అంతర్జాల బ్యాంకింగ్ ప్రయోజనాలు
33. Currency-కరెన్సీ
34. Clearing House - క్లియరింగ్ హౌస్
35. Pie Diagram- పై చిత్రం
36. Concept of Mode-బాహుళకం భావన
37. Find the mode from the following data

WAGES

380	430	480	480	480
570	590	600	600	

దిగువ పేర్కొన్న దత్తాంశానికి బాహుళకాన్ని కనుక్కోండి?

వేతనాలు:

380	430	480	480	480
570	590	600	600	

రెండో సంవత్సరం

SECTION-A

Time : 3 hours Max Marks: 100

I. Answer ANY THREE of the following questions in not exceeding 40 lines each.

I. కింది ప్రశ్నల్లో ఏ మూడింటికైనా 40 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (3X10=30)

1. Analyze Critically the characteristics of developing economics with Special reference to India?
భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి?
2. How can inequalities in the distribution of Income and wealth be reduced ?
ఆదాయ సంపద పంపిణీలోని అసమానతలను ఏ విధంగా తగ్గించగలరో తెలియజేయండి?
3. Describe the causes for Low productivity in agriculture ?
వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకతకు కారణాలను విశదీకరించండి?
4. Critically examine the industrial policy resolution 1991 ?
పారిశ్రామిక విధాన తీర్మానం 1991ని విమర్శనాత్మకంగా పరిశీలించండి?
5. Brifly explain the development and welfare programes of the Government of Telangana ?
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించండి.

SECTION-B

II. Answer ANY EIGHT of the following questions in not exceeding 20 lines each.

కింది ప్రశ్నల్లో ఏ ఎనిమిదింటికైనా 20 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి? (8X5=40)

6. Describe the family planning Programme in india ?
భారతదేశంలోని కుటుంబ నియంత్రణ పథకాన్ని విశదీకరించండి?
7. Examine the causes for poverty in India (any five).
భారతదేశంలో పేదరికానికి గల కారణాలను పరిశీలించండి? (ఏవైనా ఐదు)
8. Examine the different types of unemployment ?
వివిధ నిరుద్యోగిత రకాలను పరిశీలించండి
9. Write a note on NITI Aayog?
నీతి ఆయోగ్‌పై లఘు వ్యాఖ్యను రాయండి?
10. What are the Causes of Rural Indebtedness ?
గ్రామీణ రుణ గ్రస్తతకు గల కారణాలు ఏవి?
11. What are the defects of agricultural marketing in India ?
భారతదేశ వ్యవసాయ మార్కెటింగ్‌లో గల లోపాలు ఏవి
12. Indicate the measures to solve tje provlems of unemplayment ?
చిన్న తరహా పరిశ్రమల సమస్యలను పరిష్కరించే చర్యలను సూచించండి?
13. What are the major objectives of LIC?
జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లక్ష్యాలను తెలపండి?
14. Assess the role of international trade on Indian economy ?
భారతదేశ ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ వర్తక పాత్రను అంచనా వేయండి ?
15. why should we Protect the environment ?
పర్యావరణాన్ని ఎందుకు సంరక్షించాలి?
16. Discuss the Importance of kaleshwaram project ?
కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను చర్చించండి?
17. Write brief note on education profile of the Telangana State?
తెలంగాణ రాష్ట్రంలో విద్య తీరు తెన్నులను క్లుప్తంగా వాఖ్యానించండి?

SECTION-C

III. Answer ANY FIFTEEN of the following questions in not exceeding 5 lines each.

కింది ప్రశ్నల్లో ఏవైనా పదిహేనింటికి 5 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (15X2=30)

18. Economic Growth- ఆర్థికవృద్ధి
19. Literacy rate-అక్షరాస్యత రేటు
20. Infant Mortality rate- శిశు మరణాల రేటు
21. Janani Suraksha Yojana- జననీ సురక్ష యోజన
22. Percapita Income -తలసరి ఆదాయం
23. Inclusive Growth -సమ్మిళిత వృద్ధి
24. Balanced Regional Development- సంతులిత ప్రాంతీయాభివృద్ధి
25. Green Revelution-హరిత విప్లవం
26. Nabard- నాబార్డ్
27. Micro Finance -సూక్ష్మ విత్తం
28. Libaralization - సరళీకరణ
29. Make in India భారతదేశంలో తయారు చేయుట
30. Tertiary Sector-తృతీయ రంగం
31. Infrastructure- అవస్థాపన
32. FDI-ఎఫ్‌డీఐ
33. Balance of Trade- విదేశీ వర్తక సంతులనం
34. Sustainable development- సుస్థిరాభివృద్ధి
35. Eco System-ఆవరణ వ్యవస్థ
36. Rythu Bandhu -రైతుబంధు
37. TS-i Pass- టి.ఎస్. ఐపాస్

పానుగంటి కేశవ రెడ్డి
రచయిత
వైష్ణవి పబ్లికేషన్స్
గోదావరిఖని
9949562008

బ్యాంకుల ఆవిర్భావం

మీకు తెలుసా?

- 1606లో యూరప్‌లో ఆమ్‌స్టర్‌డ్యామ్ ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉండేది. ఇక్కడ మార్పిడికి ప్రభుత్వం ఆమోదించిన 846 రకాల బంగారు, వెండి నాణేలు ఉండేవి.
- ఈ నాణేల బరువు, నాణ్యతలపై వ్యాపారుల మధ్య అనుమానాలుండేవి. ఈ సమస్య పరిష్కారానికి ఆమ్‌స్టర్‌డ్యామ్‌లోని వ్యాపారులందరూ కలిసి నగర యాజమాన్యంలో ఒక బ్యాంక్‌ను స్థాపించారు.
- ఈ బ్యాంక్ వ్యాపారం పెరిగి రెండు శతాబ్దాల పాటు విజయవంతంగా పనిచేసింది.
- ఒక వర్తకుడు తన నాణేలను బ్యాంకుకు తీసుకెళ్లి ఇస్తే బ్యాంక్ అతడు ఇచ్చిన నాణేల బరువు తూచి, నాణ్యతను పరిశీలించి, ఒక రసీదు ఇచ్చి అతని పేరున ఒక ఖాతా తెరుస్తారు.
- ఆ వ్యాపారి తనకు కావలసినపుడు స్వచ్ఛమైన బంగారం పొందవచ్చు. అవసరమైతే దీనిలో కొంత మొత్తం ఇంకొక వ్యక్తికి బదిలీ చేయవచ్చు.
- బ్యాంక్‌లు నిజాయతీగా పనిచేసేవి. దీన్ని వ్యాపారుస్థులందరూ నమ్మేవారు. నాణేలకు బదులు బ్యాంక్ రసీదులను అడిగేవారు. లేదా తమ ఖాతాలో బదిలీ చేయమనేవారు.
- అడిగినప్పుడు బ్యాంక్ తమకు స్వచ్ఛమైన బంగారం ఇస్తుందని వ్యాపారస్థులకు నమ్మకం ఉండేది. బ్యాంక్‌లో జమ చేసిన మొత్తం కొత్తరకం డబ్బుగా మారేది.
- ప్రజలు బ్యాంక్‌ల్లో దాచుకునే డబ్బును 'జమ' అనేవారు.